# అర్జీలపై సత్వరమే స్పందించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి
- ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరణ



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, ఇతర అధికారులు

కలెక్టరేట్, డిసెంబర్ 18: ప్రజావాణిలో స్వీక రించిన అర్జీలపై అధికారులు సత్వరమే స్పందించి, తగిన న్యాయం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. నగరంలోని కలెక్ట రేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆమె ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, పెండింగ్ సమస్యల పరిష్కారానికి నిర్దిష్ట గడువు పెట్టుకుని సత్వరమే, క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని సూచించారు. కాగా, కరీంనగర్ మున్సిపల్ కార్యా లయంలో పెండింగ్ సమస్యలపై 34, కొత్తపల్లి తహసీల్ కార్యాలయానికి 16, కరీంనగర్ ఆర్డీవో కార్యాలయ పరిధిలో సమస్యలపై 11, గంగాధర తహసీల్ కార్యాలయానికి 9 ఫిర్యాదులు వచ్చాయి. మిగతా అర్జీలు ఇతర ప్రభుత్వ విభా గాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్వో పవన్‌కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్, రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన టీఎన్జీవోస్ నాయకులు



మంత్రి శ్రీధర్‌బాబును సత్కరించి పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీఎన్జీవోస్ నాయకులు

కొత్తపల్లి, డిసెంబర్ 18: రాష్ట్ర ఐటీ, పరిశ్ర మల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును టీఎన్జీ వోస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వ కంగా కలిశారు. మంత్రికి సంఘం అధ్యక్ష, కార్య దర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మణ రావు ఆధ్వర్యంలో శాలువా, గజమాలతో సత్క రించారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించ డంలో సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అసోసియేట్ అధ్య క్షుడు రాగి శ్రీనివాస్, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, అర్బన్ అధ్యక్షుడు సర్దార్ హర్మీందర్‌సింగ్, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్ భరద్వాజ్, నాయకులు మల్క రాజేశ్వర్‌రావు, కోట రామ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గుంత పూడ్చివేత

గంగాధర, డిసెంబర్ 18: మండల కేంద్రానికి వెళ్లే దారిలో పెద్ద గుంత పడి రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతు న్నారు. ఈ విషయాన్ని స్థానిక ఆటో యూనియన్ సభ్యులు జడ్పీ టీసీ పుల్కం అనురాధ-నర్సయ్య దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన జడ్పీటీసీ కంకర, సిమెంట్ వేయించి గుంతను పూడ్చి వేయించారు. జడ్పీటీసీకి ఆటోయూనియన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు



సుబ్రహ్మణ్యస్వామికి పూజలు చేస్తున్న అర్చకుడు మధుసూదనా చార్యులు

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 18: గోపాల్‌పూర్‌లోని లక్ష్మీనర సింహస్వామి ఆలయంలో సోమవారం సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి సందర్భంగా అర్చకుడు మధుసూదనా చార్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలోని సుబ్రహ్మణ్యస్వామికి ఫల పంచామృతాభి షేకం, పూజలు చేశారు. సుబ్రహ్మణ్యస్వామికి పూజలు, శ్రీ వల్లీ దేవ సేన సహిత సుబ్రహ్మణ్యస్వామి వారి కల్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ చైర్మన్ దాడి రాము, సాయిని తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 18: అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో దివ్యదర్శన్ రావు తెలిపారు. కరీంనగర్ రూరల్ మండలం ఫకీర్‌పేట, జూబ్లీన గర్, ఎలబోతారం గ్రామాల్లో వికసిత భారత్ సంకల్ప యాత్ర లో భాగంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల వారీగా సంబం ధిత అధికారులు మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచులు నందయ్య, రుద్ర భారతి, కట్ల లక్ష్మి, చల్ల రామక్క, సుదర్శన్‌రెడ్డి, ఎంపీవో జగన్‌మోహన్‌రెడ్డి, ఏఈవో అనుజ్ఞ, చామనపల్లి పీహెచ్‌సీ వైద్యుడు మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి అభినందన

కొత్తపల్లి, డిసెంబర్ 18: మండలంలోని ఎలగందుల మోడల్ స్కూల్ విద్యార్థి హర్షవ ర్ధన్ రాష్ట్రస్థాయి వాలీ బాల్ పోటీలకు ఎంపికై నట్టు పీడీ హరీశ్ తెలి పారు. హర్షవర్ధన్‌ను సోమవారం ప్రిన్సిపాల్ సరిత, అధ్యాపకులు అభినందించారు.



హర్షవర్ధన్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

# అభివృద్ధిని పట్టించుకోని 'బండి'



మాట్లాడుతున్న బీఆర్ఎస్ యూత్ నాయకుడు జక్కుల నాగరాజు

- బీఆర్ఎస్ యూత్ నాయకుడు జక్కుల నాగరాజు

కార్పొరేషన్, డిసెంబర్ 18: కరీంనగర్ పార్ల మెంట్ నియోజకవర్గ అభివృద్ధిని ఎంపీ బండి సంజయ్ విస్మరించారని బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు జక్కుల నాగరాజు పేర్కొన్నారు. స్థానిక బీఆర్ఎస్ యూత్ కార్యాలయంలో సోమ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్లలో పార్లమెంట్ నియో జకవర్గ అభివృద్ధి కోసం రూపాయి కూడా తెలేని బండి సంజయ్ మళ్లీ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి ఏం సాధిస్తారని ప్రశ్నించారు.? అలాంటి నాయకుడికి ఓటు వేయడం వృథా అని పేర్కొ న్నారు. బండి సంజయ్ గల్లీ రాజకీయాలే చేస్తు న్నారని విమర్శించారు. మతం, కులం పేరుతో యువతను రెచ్చగొట్టి వారి భవిష్యత్‌తో ఆడుకుం టున్నారని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ అధి కారంలో ఉన్నా యువతకు అవసరమయ్యే ఒక్క ప్రాజెక్టును కూడా తీసుకురాలేకపోయారని దుయ్యబట్టారు. అదే గతంలో ఎంపీగా పని చేసిన వినోద్‌కుమార్ ప్రతిపక్షంలో ఉన్నా కూడా కరీంన గర్ పార్లమెంట్ అభివృద్ధికి అనేక ప్రాజెక్టులు తీసు కువచ్చారన్నారు. కరీంనగర్‌కు స్మార్ట్‌సిటీ తీసుకు వచ్చి వేల కోట్ల నిధులు వచ్చేందుకు కృషి చేశార న్నారు. కరీంనగర్ పార్లమెంట్ మీదుగా నాలుగు జాతీయ రహదారులను సాధించారన్నారు. కొత్త పల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్‌ను సాధించి ప్రధాని మోదీతో శంకుస్థాపన చేయించారని గుర్తు చేశారు. ఇప్పటికే ఈ రైల్వే పనులు సిద్దిపేట వరకు పూర్తయ్యాయని, అతి త్వరలోనే కరీంనగర్ వరకు పూర్తి కానున్నాయన్నారు. తీగలగుట్టపల్లి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి కూడా మంజూరు చేయించారని పేర్కొన్నారు. కానీ ఎంపీ బండి సంజయ్ మాత్రం ఒక్కటి కూడ తీసుకురాలేకపోయారని విమర్శిం చారు. అసెంబ్లీ ఎన్నికల్లో బండి సంజయ్ ఓడిపో వడంతో మళ్లీ కొత్త డ్రామాకు తెర తీశారని విమ ర్శించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనాథ్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, సాయికృష్ణ, అనిల్, సముద్రాల ఓంకార్, ప్రభాకర్, అజయ్, శ్రీనివాస్, రాజశేఖర్, వంశీ, శ్రీకాంత్, బాలకృష్ణ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## హరితహారానికి మొక్కలు సిద్ధం

గంగాధర, డిసెంబర్ 18 : హరితహారంలో భాగంగా కురిక్యాల గ్రామ పంచాయతీ పరిధిలో నాటడానికి మొక్కలు సిద్ధం చేస్తున్నట్లు సర్పంచ్ మేచినేని నవీన్‌రావు తెలిపారు. కురిక్యాల నర్సరీ లోని మొక్కలను సోమవారం ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేచినేని నవీన్ రావు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ పరిధి లోని నర్సరీలో 10 వేల మొక్కలు పెంచడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. హరితహారంలో భాగంగా ఇంటింటికీ 6 పండ్లు, పూల మొక్కలు అందజేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.



నర్సరీని పరిశీలిస్తున్న సర్పంచ్ నవీన్‌రావు

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

చొప్పదండి, డిసెంబర్ 18: పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశా లలో సోమవారం హెచ్ఆర్‌కో కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చినట్లు కంపెనీ ఆర్ఎం తాళ్లపల్లి అశోక్ తెలిపారు. జాబ్ మేళాకు 286 మంది యువత హాజరు కాగా, 68 మంది ఉద్యోగాలు సాధించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ, వివిధ కంపెనీల హెచ్ఆర్‌లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న గుర్రం రుద్రమ-రమణారెడ్డి

చొప్పదండి, డిసెంబర్ 18: చొప్పదండిలోని శ్రీ వేంకటేశ్వర-మణికంఠ ఆలయ అభివృద్ధి కోసం పట్టణంలోని గుర్రం రుద్రమ-రమణారెడ్డి రూ. 10,116, గుర్రం లక్ష్మి-దామోదర్‌రెడ్డి రూ. 5,116 అందజేశారు. ఈ సంద ర్భంగా ఆలయ చైర్మన్ వెంకటేశ్ గౌడ్ మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బొడిగె వెంకన్న గౌడ్, ఎన్నం మునీందర్, కార్యదర్శులు ఉస్కె రాజశేఖర్ రెడ్డి, బత్తిని ప్రశాంత్, సభ్యుడు గుర్రం సమర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ బబితా విశ్వనాథ్, తదితరులు

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 18: బొమ్మకల్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సుహర్ష్, ఎల్లా అవనీ రెడ్డి జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బబితా విశ్వనాథ్ తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులను చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బబితా విశ్వనాథ్ అభినందించారు. పాఠశాల స్పోర్ట్స్ ఇన్‌చార్జి శ్రీకాంత్, కోచ్ సురేందర్ సింగ్ పాల్గొన్నారు.

## నెట్ బాల్ పోటీలు

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 18: నగునూర్‌లోని క్రీడా ప్రాంగణంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీలను సోమవారం పీడీ మారోజు కృష్ణ ప్రారంభించారు. ఈ పోటీలకు సుమారు 250 మంది క్రీడాకా రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎస్‌జీటీ నెట్ బాల్ సెక్ర టరీ పోతన శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.